ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 17.03.2025 సమయం: 1230 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచంలోనే ప్రతిష్టాత్మకమైన చర్చా వేదికల్లో ఒకటైన రైజీనా డైలాగ్ 2025 పదవ సంచికను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు.
2. పాకిస్తాన్ తో శాంతిని పెంపొందించేందుకు చేసిన ప్రతి ప్రయత్నానికి ఆ దేశం నుంచి శత్రుత్వం ఎదురయిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు.
3. వక్ఫ్ సవరణ బిల్లు పేద ముస్లింలకు అనుకూలంగా ఉందని సవరణ బిల్లుపై ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ చైర్మన్ జగదాంబిక పాల్ అన్నారు.
4. 2025 కబడ్డీ ప్రపంచ కప్ ఈ సాయంత్రం ఇంగ్లాండ్‌లో ప్రారంభం కానుంది. భారత పురుషుల జట్టు ఇటలీతో వోల్వర్‌హాంప్టన్‌లో తొలి మ్యాచ్ ఆడుతుంది.

**PM RAISINA DIALOGUE**

ప్రపంచంలోనే ప్రతిష్టాత్మకమైన చర్చా వేదికల్లో ఒకటైన రైజీనా డైలాగ్ 2025 పదవ సంచికను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు . న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టఫర్ లక్సన్ ముఖ్య అతిథిగా పాల్గొని ముఖ్య ఉపన్యాసం చేస్తారు . మూడు రోజుల పాటు జరిగే రెజీనా డైలాగులో కాలచక్ర ప్రజలు శాంతి భూమి అనే ఇతివృత్తంతో చర్చలు జరగనున్నాయి. ప్రపంచ దేశాలకు చెందిన మేధావులు , విధాన నిర్ణేతలు , వివిధ రంగాల్లో ఆరు భిన్నమైన ఇతివృత్తాలపై చర్చలు జరపనున్నారు. రాజకీయాలు పర్యావరణం డిజిటల్ గ్రహం మొదలైన ఆరు ఇతివృత్తాలను చర్చల కోసం ఎంపిక చేశారు . పదవ రైసీనా డైలాగ్ సదస్సు లో 125 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. వారిలో మంత్రులు , మాజీ ప్రభుత్వ అధినేతలు , ప్రస్తుత ప్రభుత్వ అధినేతలు , సైనిక కమాండర్లు , వాణి జ్య దిగ్గజాలు , సాంకేతిక పరిజ్ఞాన నిపుణులు , విద్యావేత్తలు , వ్యూహాత్మక వ్యవహారాల నిపుణులు , వివిధ

సంస్థల ప్రతినిధులు , యువజనులు ఉంటారు . 3,500 మంది ప్రత్యక్షంగాను లక్షలాదిమంది పరోక్షంగానూ ఈ సదస్సులో పాల్గొంటారు. భూ రాజకీయ వ్యవహారాలు ఆర్థిక వ్యవస్థలకు సంబంధించిన అత్యంత క్లిష్టమైన సవాళ్లపైన పరిష్కారాలు వెలిగేందుకు చర్చ వేదికగా భారత్ రైజీనా డైలాగును ప్రారంభించింది. ఈ సదస్సుకు హాజరయ్యేందుకు వివిధ దేశాల ప్రముఖులు ఇప్పటికే న్యూఢిల్లీ చేరుకుంటున్నారు. మన దేశానికి చేరుకుంటున్న ప్రముఖులకు ఘన స్వాగతం లభించింది.

NSD

**EVE NEW ZEALAND PM VISIT**

మన దేశంలో ఐదు రోజుల పాటు పర్యటిస్తున్న న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టఫర్ లక్సన్ తో మన ప్రధానమంత్రి నరేంద్రమోది ఈరోజు చర్చలు జరుపుతారు. మంత్రులు, ఉన్నతాధికారులు, వ్యాపారవేత్తలు , మీడియా ప్రతినిధులు , భారతీయ సంతతికి చెందిన ప్రతినిధులతో న్యూజిలాండ్ ప్రధానమంత్రి వెంట ఒక ఉన్నత స్థాయి బృందం ఉంది . కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్పీ సింగ్ బగేల్ విమానాశ్రయంలో లక్సన్ కు స్వాగతం పలికారు. రెండు దేశాల మధ్య సంబంధాలను సమీక్షిస్తారు . అనంతరం ఆయన రెజీనా డైలాగ్ సదస్సుకు హాజరవుతారు . రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కూడా న్యూజిలాండ్ ప్రధానమంత్రి కలుసుకుంటారు. ముంబైలో ఆయన పర్యటించి వ్యాపార దిగ్గజాలతో చర్చలు జరుపుతారు. రెండు దేశాల మధ్య ఆర్థిక సహకారాలను మరింతగా విస్తృతం చేసేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుంది. 2024 ఏప్రిల్ 2025 జనవరి మధ్య రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వ్యాపారం 100 కోట్ల అమెరికా డాలర్లు దాటిందని వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ తెలియజేశారు.

NSD

**PM PODCAST:**

పాకిస్తాన్ తో శాంతిని పెంపొందించేందుకు చేసిన ప్రతి ప్రయత్నానికి కూడా శత్రుత్వం ఎదురయిందని ప్రతిసారి మోసాన్ని మన దేశం ఎదుర్కొందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

అన్నారు. పాకిస్తాన్ నాయకత్వం ఇకనైనా విచక్షణతో ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**సౌండ్ బైట్ ... ప్రధానమంత్రి**

కృత్రిమ మేధస్సుకి సంబంధించిన పరిశోధకుడు లెక్స్ ఫ్రీడ్ మన్ తో కలిసి ఒక పాడ్ కాస్ట్ చేస్తూ మోదీ భారతీయులు సామరస్యం శాంతికాముకులని అన్నారు. తాను పాకిస్తాన్ ప్రధానమంత్రి నవాజ్ షరీఫ్ ను 2014లో ప్రత్యేకంగా తన ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానించాలని రెండు దేశాల మధ్య కొత్త అధ్యాయం దానితో ప్రారంభం అవుతుందన్న ఆశాభావంతో తాను ఆ ఆహ్వానాన్ని ఇచ్చానని దానికి బదులుగా పాకిస్తాన్ శత్రుత్వం తోనే స్పందించిందని మో దీ చెప్పా రు. రష్యా, ఉక్రెయిన్ యుథం గురించిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఇరు పక్షాలు చర్చలకు సిద్ధం అయితేనే ఈ పోరాటానికి పరిష్కారం సాధ్యమని మోదీ అన్నారు. ఉక్రెయిన్ తన మిత్రపక్షాలతో ఎన్ని చర్చలు జరిపినప్పటికీ రష్యాతో కలిసి చర్చలు జరపనిదే ఎటువంటి బలం ఉండదని ఆయన చెప్పారు . పొరుగు దేశాల మధ్య అప్పుడప్పుడు అనంగీకారం ఉన్నప్పటికీ అది వివాదంగా మారకుండా చూసుకోవాలని మోదీ చెప్పారు.

NSD

## **NIRMALA SITHARAMAN** (PMIS)

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం ( PMIS) ప్రత్యేక యాప్‌ను ప్రారంభించనున్నారు. ఈ పథకంలో భాగంగా ఈనెల 31 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. ఈ రెండవ రౌండ్ పథకంలో సులభంగా నమోదు చేసుకోవడాన్ని పెంచడం లక్ష్యంగా ఈ యాప్ రూపొందించారు. అనేక మంది దరఖాస్తుదారులకు ఎదురవుతున్న పరిమిత కంప్యూటర్ యాక్సెస్ సవాలును పరిష్కరించడానికి ఈ యాప్ ప్రయత్నిస్తుంది. PMIS కోసం ప్రత్యేకంగా ఒక సౌలభ్య కేంద్రాన్ని కోల్‌కతాలో ఏర్పాటు చేస్తారు. ఈ కేంద్రం

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ , భారత పరిశ్రమల సమాఖ్య CII సంయుక్తంగా నిర్వహిస్తాయి.

NSD

**JAGDAMBIKA PAL – WAQF**:

వక్ఫ్ సవరణ బిల్లు పేద ముస్లింలకు అనుకూలంగా ఉందని సవరణ బిల్లుపై ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ చైర్మన్ జగదాంబిక పాల్ అన్నారు. ఈ బిల్లు పైన అఖిల భారత ముస్లిం వ్యక్తిగత చట్టాల బోర్డు నిరసన వ్యక్తం చేయడానికి స్పందిస్తూ ఆయన ... 428 పేజీల ఈ రిపోర్టును సభకు సమర్పించారని వక్ఫ్ బోర్డు పనితీరును మెరుగుపరిచేందుకు సవరణలు చేశారని చెప్పారు.

**(Byte - Jagdambika Pal)**

ప్రభుత్వానికి వ్యతిరేకంగా అల్ప సంఖ్యాక వర్గాలలో అపోహలు సృష్టించేందుకు కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. సమతూకంతో కూడుకున్న నిష్పాక్షికమైన ఒక చట్టాన్ని తీసుకువచ్చే లక్ష్యంతోనే ప్రభుత్వం సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు ఈ బిల్లును పంపిందని, ముస్లిం సంస్థలు, ఇతర భాగస్వాములతో కూలంకషంగా చర్చలు జరిపిన తర్వాత సవరణలతో చట్టాన్ని రూపొందించే వీలు కల్పిస్తామని ఆయన తెలియజేశారు.

**NSD**

**R.G. KAR MEDICAL COLLEGE**

పశ్చిమ బెంగాల్ లో కోల్కతాలోని ఆర్ జి కళాశాల ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ పై అత్యాచారం, హత్య కేసులో సుప్రీంకోర్టు ఈరోజు విచారణ చేపట్టనుంది. ఈ అంశాన్ని సుప్రీంకోర్టు స్వచ్ఛందంగా విచారణకు చేపట్టింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ కన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ లతో కూడి ధర్మాసనం ఈరోజు ఈ స్వచ్ఛంద విచారణ జరపనున్నారు . కోల్కతాలోని ప్రభుత్వ ఆర్జీ కర్ వైద్య కళాశాల ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ పై అత్యాచారం , హత్య దేశమంతటా తీవ్రమైన సంచలనం సృష్టించింది. ఈ కేసులు కోల్కతాలోని సెషన్స్ కోర్టు దోషికి జీవిత ఖైదు విధించింది.

NSD

**JAMMU AND KASHMIR**

జమ్మూ కాశ్మీర్లోని కుప్వారా జిల్లాలో ఈ ఉదయం భద్రతా దళాలకు ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు ప్రారంభమయ్యాయి. ఉత్తర కాశ్మీర్లోని రజచల్ ధార్వా రాజవార్ ప్రాంతంలో సమాచారం అందుకున్న భద్రతా దళాలు గాలింపు చర్య జరపగా తీవ్రవాదులు వారిపై కల్పన ప్రారంభించినట్లు తెలుస్తోంది. పోలీస్ ఇతర భద్రతా దళాల సిబ్బంది ఈ సంయుక్త చర్యలో పాల్గొంటున్నారు.

NSD

**DoT- HACKATHON**:

సామాజిక పారిశ్రామిక సమస్యలకు పరిష్కారాలు అన్వేషించే ప్రయత్నంలో భాగంగా పరిష్కారాల అభివృద్ధిని వేగవంతం చేసేందుకు టెలీ కమ్యూనికేషన్స్ శాఖ హ్యాకథాన్ 2025ను ప్రకటించింది ఆరు నెలల పాటు జరిగే ఈ కార్యక్రమంలో విద్యార్థులు , పరిశ్రమల వారు , వృత్తి నిపుణులు పాల్గొనవచ్చు . 100 5జి న్యూస్ కేసు లాబ్స్ కు టెలికమ్యూనికేషన్స్ విభాగం ఆర్థిక సహాయం మెంటర్షిప్ మార్గదర్శకత్వం అందిస్తుంది. దీనితో ఆలోచనలను అమలుకు వీలు అయ్యే సాంకేతిక పరిజ్ఞానాలుగా పరివర్తనం చేసేందుకు వారికి సహాయం లభిస్తుందని కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

NSD

**DELHI-BANGLADESHI ARRESTED**:

బంగ్లాదేశ్ నుంచి మన దేశానికి అక్రమంగా వలస వచ్చిన ఏడుగురు బంగ్లాదేశ్ జాతీయలను ఢిల్లీ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా అరెస్టు చేశారు. భారత్, బంగ్లాదేశ్ సరిహద్దు వద్ద నది మార్గాల ద్వారా మన దేశంలో వచ్చిన ఈ బంగ్లాదేశీయులు ఢిల్లీ జాతీయ రహదారి ప్రాంతంలో వివిధ ప్రదేశాల్లో నివసిస్తున్నారని తూర్పు జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ తెలియజేశారు. వారిని స్వదేశానికి తిరిగి పంపేందుకు విదేశీయుల ప్రాంతీయ రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రక్రియ

ప్రారంభించింది అని ఆయన చెప్పారు. .

NSD

**MUMBAI- GOLD SEIZED**:

ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో జరిపిన వివిధ చర్యల్లో ముంబై కస్టమ్స్ విభాగం 10 కిలో గ్రాముల బంగారం స్వాధీనం చేసుకుంది దీని విలువ 8 కోట్ల 47 లక్షల రూపాయలని ముంబై పోలీసులు తెలియజేశారు . ముగ్గురు ప్రైవేట్ విమానాశ్రయ సిబ్బంది , ఇద్దరు ఇతర వ్యక్తులతో సహా మొత్తం ఐదుగురిని అరెస్టు చేసినట్లు తెలుస్తోంది . బంగారాన్ని తమ దుస్తుల్లో దాచుకొని ఈ సిబ్బంది బయటకు తీసుకుని వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా కస్టమ్స్ సిబ్బంది వారిని పట్టుకున్నట్లు అధికారులు చెప్పారు.

NSD

**KABADDI WORLD CUP**

2025 కబడ్డీ ప్రపంచ కప్ ఈ సాయంత్రం ఇంగ్లాండ్‌లో ప్రారంభం కానుంది. భారత పురుషుల జట్టు ఇటలీతో వోల్వర్‌హాంప్టన్‌లో తొలి మ్యాచ్ ఆడుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమాన ప్రకారం సాయంత్రం 5:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఏడు రోజుల పాటు 60 మ్యాచ్‌లతో ఈ పోటీలు యునైటెడ్ కింగ్‌డమ్‌లోని వెస్ట్ మిడ్‌ల్యాండ్స్ ప్రాంతంలోని బర్మింగ్‌హామ్ , కోవెంట్రీ, వాల్సాల్, వోల్వర్‌హాంప్టన్‌లలో జరుగుతాయి.

NSD

Prime Minister Narendra Modi will inaugurate the 10th edition of Raisina Dialogue 2025 in New Delhi today. Prime Minister of New Zealand, Christopher Luxon, will join the inaugural session as the Chief Guest, and deliver the keynote address. The three-day Dialogue will be held from today till Wednesday. The theme this year is "Kālachakra - People, Peace and Planet”. During the event, decision makers and thought leaders of the world will engage each other across conversations in various formats, over six thematic pillars. These include Politics Interrupted: Shifting Sands and Rising Tides; Resolving the Green Trilemma: Who, Where, and How, and Digital Planet: Agents, Agencies and Absences.

**<><><>**

Prime Minister Narendra Modi will hold talks with his New Zealand counterpart Christopher Luxon in New Delhi today, covering various aspects of India-New Zealand relations. The visiting leader will also call on President Droupadi Murmu at Rashtrapati Bhawan this afternoon. Mr Luxon's visit aims to strengthen the bilateral relationship between both the countries, reaffirming their commitment to deepen ties across all sectors and foster people-to-people connections. He arrived in New Delhi yesterday on a five-day visit to India. The Prime Minister is accompanied by a high-level delegation, including Ministers, senior officials, businesses, media and members of the Indian diaspora community. Mr Luxon will also visit Mumbai where he will have interactions with business leaders.

**<><><>**

Prime Minister Narendra Modi has said that every attempt to foster peace with Pakistan was met with hostility and betrayal and hoped that wisdom would prevail on the leadership in Islamabad to improve bilateral ties. In an interaction with US-based popular podcaster and computer scientist Lex Fridman, Mr Modi recalled that he had specially invited his Pakistan counterpart Nawaz Sharif for his swearing-in ceremony in 2014 with the hope that the two countries could turn a new leaf.

**<><><>**

Finance Minister Nirmala Sitharaman is scheduled to launch a dedicated app for the Prime Minister's Internship Scheme today. The launch aims to enhance participation by facilitating easier registration for the second round of the scheme. It will accept applications until March 31. The app seek to address the challenge of limited computer access by leveraging the widespread use of mobile phones, which offer a user-friendly alternative for many applicants.

**<><><>**

The Supreme Court is slated to hear today the matter where it has taken suo moto cognisance of the rape and murder of a junior doctor at West Bengal government-run R.G. Kar Medical College and Hospital in Kolkata. A Bench of Chief Justice of India Sanjiv Khanna and Justice Sanjay Kumar will resume hearing the suo moto case today.

**<><><>**

In Jammu and Kashmir, an encounter broke out between security forces and terrorists in North Kashmir’s Kupwara district this morning. A police spokesperson told Akashvani News that on the basis of specific inputs about the presence of terrorists hiding in Krumhoora, Zachaldara

Rajwar area, a search operation was launched by a joint team of police and other security forces personnel.

**<><><>**

The Kabaddi World Cup 2025 is set to begin in England this evening. The Indian Men's team will start their campaign against Italy at Wolverhampton. The match will begin at 5:30 PM IST.

**MN::DIVYA DPP 17.03.2025**

**JAGDAMBIKA PAL - WAQF**

Chairman of Joint Committee of Parliament on the Waqf (Amendment) Bill Jagdambika Pal has said that the Bill is in favour of the poor Muslims. On All India Muslim Personal Law Board protest over the Waqf Amendment Bill, Mr Pal told reporters in New Delhi that 428 page report has been tabled in the House and the amendments have been made for the betterment of Waqf Board. He alleged that there is a conspiracy to create a fake narrative among minority communities against the government. He said, the government referred the bill to a Joint Parliamentary Committee to consult with the Muslim organizations and other stakeholders to frame a fair and balanced legislation.

**(Byte - Jagdambika Pal) https://x.com/ians_india/status/1901510669805248754**

**<><>DIPENDRA/1150**

**MN::DIVYA DP-I 17.03.2025**

**MUMBAI- GOLD SEIZED**

Mumbai Customs has seized over 10 kg of gold worth Rs 8.47 crore in four operations at the international airport here and arrested five individuals, including three private airport staff members, officials said on Monday. The seizures took place between 13 and 15 March, with some of the accused concealing the precious metal in their clothing and undergarments, they said. Providing details of the operations, a Customs official stated that a private staff member at Chhatrapati Shivaji Maharaj International Airport was intercepted, and six oval-shaped capsules containing 2.8 kg of 24-karat gold dust in wax form, valued at Rs 2.27 crore, were found hidden in his trouser pockets. The individual was subsequently arrested under the Customs Act, the official added.

**MN DP-I 17.03.2025**

**DoT- HACKATHON**

The Department of Telecommunications (DoT) has announced the 5G Innovation Hackathon 2025, aimed at accelerating the development of innovative 5G-powered solutions to address societal and industrial challenges. This is a six-month initiative and open for students, startups, and professionals. The programme provides mentorship, funding, and access to over 100 5G Use Case Labs, enabling participants to transform visionary ideas into scalable technologies. The Ministry of Communications informed that the hackathon invites proposals focused on key 5G applications such as AI-driven network maintenance, IoT-enabled solutions, 5G broadcasting, smart health, agriculture, industrial automation and among others. It added that under the hackathon an array of support mechanisms to help participants take their innovations to the next level will be provided.

The Ministry said that winners will receive significant rewards, including 5 lakh rupees for the 1st place, 3 lakh rupees for the runner-up, and 1.5 lakh rupees for the 2nd runner-up. Apart from this, Best Idea and Most Innovative Prototype will receive special mentions with an amount of 50 thousand rupees.

**<><>RAHISUDDIEN/1134**

**MN DP-I 17.03.2025**

**DELHI-BANGLADESHI ARRESTED**

Delhi Police have arrested seven Bangladeshi immigrants in a special drive. District Commissioner of Police, East District, Abhishek Dhania said that all the arrested Bangladeshi nationals had come to India through river routes near India-Bangladesh border and they were residing at various locations in Delhi-NCR to evade detection. Mr. Dhania added that their deportation process has been initiated with the assistance of the Foreigners Regional Registration Office.

**AKSHIT/1101**